ఘనంగా డాక్టర్స్ డే

సిరిసిల్ల టౌన్: డాక్టర్ దేవయానిని సన్మానిస్తున్న ప్రిన్సిపాల్ రాజిరెడ్డి

సిరిసిల్ల టౌన్, జూలై 1: జిల్లా వ్యాప్తంగా సోమవారం డాక్టర్స్ డే వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా పలువురు వైద్యులను సన్మానించారు. జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ నర్సింగ్ హోమ్స్ ఆధ్వర్యంలో స్థానిక ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన వేడుకల్లో డీఎంహెచ్‌వో సుమన్‌మోహన్‌రావును సన్మానించారు. స్థానిక కృష్ణవేణి ట్యాలెంట్ స్కూల్‌లో వైద్యులు సురసుర రాధాకృష్ణ, సురేంద్రబాబు, కోడం విక్రమ్, దేవయానిని ప్రిన్సిపాల్ రాజిరెడ్డి సత్కరించారు. ఇక్కడ జిల్లా ప్రైవేట్ దవాఖానల అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ రమేశ్, జైల్‌సింగ్, మురళీకృష్ణ, సురసుర రాధాకృష్ణ, మానేరు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు చింతోజు భాస్కర్, తదితరులు ఉన్నారు.

వేములవాడ, జూలై 1: వైద్యుల దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం వైద్యులను సత్కరించారు. ఇక్కడ లయన్స్ క్లబ్ జిల్లా కోర్ కమిటీ సభ్యుడు తీగల వెంకటేశ్వర్‌రావు, జోన్ చైర్‌పర్సన్ మారం కుమార్, వేములవాడ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కట్కం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బాశెట్టి శ్రీనివాస్, సభ్యులు కొమ్మ నటరాజ్, వైద్యులు ఆనందరెడ్డి, నాగమల్ల శ్రీనివాస్, నాగరమేశ్, కోయినేని రాజేందర్, సంతోష్, ప్రదీప్ ఉన్నారు.

వేములవాడ రూరల్, జూలై 1: హన్మాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం డాక్టర్ డే నిర్వహించారు. వైద్యురాలు దివ్యశ్రీని నాయకులు చిలుక ప్రభాకర్ రెడ్డి, చెన్నాడి జగన్‌రెడ్డి, పసుల లక్ష్మీరాజం, ఆశ వర్కర్ గౌతమి సత్కరించారు.

ముస్తాబాద్, జూలై 1: మండల కేంద్రంలో ప్రభుత్వ, ప్రైవేట్ వైద్యశాలలో జాతీయ వైద్య దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. వైద్యులు చింతోజి రాజారాం, చింతోజి శంకర్, ఎర్రవెల్లి చంద్రశేఖరరావు, అనురాధ, స్రవంతి, చింతోజి అఖిల, అశ్విను పలువురు నాయకులు ఘనంగా సన్మానించారు. మండల కేంద్రంలో ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు డాక్టర్ చింతోజి శంకర్ నోట్‌బుక్‌లు అందించారు.

ఎల్లారెడ్డిపేట, జూలై 1: మండల కేంద్రంలోని సీహెచ్‌సీ, అశ్విని దవాఖానలో వైద్యులను లయన్స్‌క్లబ్ సభ్యులు సన్మానించారు. అలాగే సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య అశ్విని హాస్పిటల్ వైద్యులు సత్యానారాయణ స్వామి, అభినవ్‌ను సత్కరించారు.

సేవ చేస్తేనే సమాజంలో గుర్తింపు

ఎంపీపీ జనగామ శరత్‌రావును సన్మానిస్తున్న ఎంపీటీసీలు, నాయకులు

ముస్తాబాద్ జూలై 1: రాజకీయాల్లో పదవులు శాశ్వతం కాదని.. పదవీ కాలంలో చేసిన అభివృద్ధి, మంచి పనులతోనే సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని ఎంపీపీ జనగామ శరత్‌రావు పేర్కొన్నారు. ఎంపీటీసీల పదవీకాలం ఐదేండ్లు పూర్తయిన సందర్భంగా సోమవారం ఎంపీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐదేండ్లు ఎంపీపీగా మండల ప్రజలకు సేవలందించడం ఎంతో సంతోషం ఇచ్చిందన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సహకారంతో మండలాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధిలో ముందు వరుసలో ఉంచామన్నారు. చరిత్రలో నిలిచిపోయేవిధంగా ముస్తాబాద్ మండలానికి మల్లన్నసాగర్ ద్వారా సాగునీరు అందించిన ఘనత తెలంగాణ తొలి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమైందన్నారు. మల్లన్నసాగర్ ప్రాజెక్టు ద్వారా ముస్తాబాద్ మండలాన్ని మరో కోనసీమలా మార్చడం సంతోషాన్ని ఇచ్చిందన్నారు. తనకు సహకరించిన అధికారు లు, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

మద్దికుంటకు చెందిన రుద్రారపు రామచంద్రం, సడిమెల సాయిలు ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబ సభ్యులను ఎంపీపీ జనగామ శరత్‌రావు పరామర్శించారు. అధైర్యపడొద్దు.. అన్నివిధాలా అండగా ఉంటామని బాధిత కుటుంబ సభ్యులకు భరోసానిచ్చారు. ఇక్కడ రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అక్కరాజు శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు నవీన్, ఎల్లం ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం జీతం 16K to 18K ఏజెంట్ కమిషన్ 6K. 9640258899, 9640468899.
NT-325755

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

నేడు జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడి పర్యటన

కలెక్టరేట్, జూలై 1: జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు (నేషనల్ కౌన్సిల్ ఫర్ షెడ్యూల్డ్ క్యాస్ట్) వడ్డేపల్లి రాంచందర్ మంగళవారం జిల్లాలో పర్యటించనున్నారు. రామగుండం నుంచి ఉదయం 9గంటలకు బయలుదేరి జిల్లా కేంద్రానికి ఉదయం 11గంటల వరకు చేరుకుంటారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్‌తో సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు.

కోడెలు, ఆవుల ఉచిత పంపిణీకి

ప్రణాళిక సిద్ధం చేయాలి

- దరఖాస్తులు స్వీకరించాలి
- నిబంధనల మేరకు అర్హులకు అందించాలి
- ప్రతి కోడె, ఆవు ఆరోగ్య రిపోర్ట్ సిద్ధం చేయాలి
- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- గోవుల ఉచిత పంపిణీపై సమీక్ష

కలెక్టరేట్: సమీకృత కలెక్టరేట్‌లో అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

కలెక్టరేట్, జూలై 1 : వేములవాడ రాజన్న గోశాలలో అదనంగా ఉన్న కోడెలు, ఆవులు అర్హులకు ఉచితంగా అందించాలని అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. అందుకు దరఖాస్తులు స్వీకరించాలని, వచ్చిన అప్లికేషన్‌ను నిర్దిష్ట గడువులోగా క్షేత్రస్థాయిలో కమిటీ పరిశీలించి నిబంధనల ప్రకారం అర్హులను ఎంపిక చేయాలని సూచించారు. ఉచిత గోవులకు సంబంధించి దరఖాస్తుల ఆహ్వాన సమాచారం ఆన్‌లైన్, గూగుల్ లింక్, దేవస్థానం వెబ్‌సైట్, ఆఫ్‌లైన్‌లో అందుబాటులో ఉంచాలన్నారు. ఈ మేరకు వేములవాడ ఆలయ గోవుల ఉచిత పంపిణీపై సోమవారం సిరిసిల్ల కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. వేములవాడ దేవస్థానానికి భక్తులు ఏటా సుమారు 2500 కోడెలు సమర్పిస్తారని, దేవాలయం వద్ద 450 నుంచి 500 వరకు కోడెలు ఉంచుకొని, మిగిలినవి వివిధ గోశాలలకు, అర్హులకు ఉచితంగా పంపిణీ చేయాలన్నారు. రైతులు, ఆలయ గోశాలలు, ప్రైవేట్ గోశాలలు, హిందూ మతాల వారి నుంచి దరఖాస్తులు స్వీకరించాలని, వీరి నుంచి అప్లికేషన్స్ రాకపోతే రైతు సంఘాలు లేదా సొసైటీలకు అవకాశం ఇవ్వాలని చెప్పారు. అర్హులకు ఏ విధంగా పంపిణీ చేయాలో ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని, వేములవాడ దేవస్థానం గోశాల నుంచి కోడెలు, ఆవులు పంపిణీ చేసిన తర్వాత వాటి నిర్వహణ పకడ్బందీగా ఉండాలని ఆదేశించారు. అధికారుల ఆకస్మికంగా తనిఖీలు ఉంటాయని చెప్పారు. పంపిణీ చేసిన కోడెలు, ఆవులపై హింసకు పాల్పడినా, నిర్లక్ష్యం వహించినా చట్ట ప్రకారం అత్యంత కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. తిప్పాపురం గోశాలలో అదనపు షెడ్ల నిర్మాణం, సీసీ ఫ్లోరింగ్, డ్రైనేజ్ నిర్మాణం కోసం దేవాదాయ ధర్మాదాయ శాఖ నుంచి రూ. కోటి నిధులు మంజూరు చేశారని, టెండర్ ప్రక్రియ ముగిసిందని, ఆ పనులు వెంటనే ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఖీమ్యానాయక్, వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్, ఈవో వినోద్‌రెడ్డి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా కొమురయ్య పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై సత్వరమే స్పందించాలి

ప్రజా సమస్యలపై అధికారులు సత్వరమే స్పందించి పరిష్కారం చూపాలని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించగా, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఖీమ్యానాయక్‌తో కలిసి ప్రజల నుంచి 196 దరఖాస్తులు స్వీకరించారు. అలాగే సిరిసిల్ల పట్టణం నెహ్రూనగర్‌కు చెందిన బూర రవీందర్ వినికిడి సమస్యతో ఇబ్బంది పడుతున్నాడు. సోమవారం కలెక్టరేట్‌లో ప్రజావాణికి వచ్చి సమస్య ను కలెక్టర్‌కు వివరించాడు. దీంతో స్పందించిన కలెక్టర్, అతడికి వెంటనే వినికిడి యంత్రాలు ఇవ్వాలని జిల్లా సంక్షేమాధికారి లక్ష్మీరాజంకు సూచించగా, రెండు యంత్రాలు అందజేశారు. సమస్యను పరిష్కరించిన కలెక్టర్‌కు రవీందర్ కృతజ్ఞతలు చెప్పాడు.

సిరిసిల్లలో కలెక్టర్ మార్నింగ్ వాక్

సిరిసిల్ల టౌన్, జూలై 1: సిరిసిల్ల పట్టణంలో కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా సోమవారం మార్నింగ్ వాక్ చేసి.. క్షేత్రస్థాయిలో సమస్యలను పరిశీలించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి వరద నీటి కట్టడికి తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. స్థానిక పద్మనగర్‌లోని ఈటీపీ నుంచి శ్రీనగర్ కాలనీ, శాంతినగర్ ప్రాంతాల మీదుగా మానేరులోకి వరద నీరు చేరుకునే ప్రాంతాలను పరిశీలించారు. వరద నీటి ద్వారా ప్రజలకు ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. పక్కా ప్రణాళికతో పనులు నిర్వహించాలని సూచించారు. నాళాల్లో పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించి.. వరద నీరు సాఫీగా వెళ్లేలా చూడాలన్నారు. ఇక్కడ మున్సిపల్ కమిషనర్ లావణ్య, డీఈ ప్రసాద్, ఏఈ స్వామి, టెక్నికల్ ఆఫీసర్ వెంకటేశ్, టీపీఎస్‌లు వినయ్, నవీన్, తదితరులు ఉన్నారు.

సిరిసిల్ల టౌన్: పట్టణంలో వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలిస్తున్న కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

వేములవాడ: శ్రీకాంత్‌గౌడ్‌ను సన్మానిస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు

సిరిసిల్ల టౌన్: బీఆర్ఎస్ నేత కల్లూరి మధును దవాఖానలో పరామర్శిస్తున్న పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

అధైర్యపడొద్దు.. అండగా ఉంటాం

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- దవాఖానలో చికిత్స పొందుతున్న కార్యకర్తకు పరామర్శ

సిరిసిల్ల టౌన్, జూలై1: అధైర్యపడొద్దు.. అన్నివిధాలా అండగా ఉంటామని బాధిత కుటుంబ సభ్యులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ భరోసానిచ్చారు. సిరిసిల్ల పట్టణానికి చెందిన బీఆర్ఎస్ నేత కల్లూరి మధు ఇటీవల జరిగిన ప్రమాదంలో గాయపడి కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. ఈ క్రమంలో సోమవారం ఆయనను హాస్పిటల్‌లో కేటీఆర్ పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఇక్కడ బీఆర్ఎస్ నాయకులు కల్లూరి రాజు, ఆకుల కృష్ణ, అన్నారం శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

శ్రీకాంత్‌గౌడ్‌కు బర్త్‌డే విషెస్ చెప్పిన కేటీఆర్

వేములవాడ, జూలై 1: తెలంగాణ ఉద్యమకారుడు వెంగళ శ్రీకాంత్‌గౌడ్ సోమవారం హైదరాబాద్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. తన పుట్టినరోజు సందర్భంగా రామన్నను కలిసి ఆశీర్వాదం తీసుకున్నానని శ్రీకాంత్‌గౌడ్ చెప్పారు. అలాగే శ్రీకాంత్‌గౌడ్‌ను బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు సత్కరించారు. ఆయన వెంట కౌన్సిలర్ విజయ్, కమలాకర్‌రెడ్డి, ప్రేమ్‌చారి ఉన్నారు.

బాలకార్మిక వ్యవస్థను నిర్మూలిద్దాం

తెలంగాణ చౌక్, జూలై 1: బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఎస్పీ అఖిల్‌మహాజన్ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ నెల 1నుంచి 31 వరకు చేపట్టే ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చా రు. చిన్న పిల్లలతో ఎవరైనా చాకిరీ చేయిస్తే క్రిమినల్ కేసులు నమో దు చేస్తామని హెచ్చరించారు. బాల కార్మికులు కనిపిస్తే టోల్‌ఫ్రీ నం బర్లు 1098, డయల్ 100కి కాల్ చేసి సమాచారం అందించాలన్నా రు. అన్ని శాఖల సమన్వయంతో పని చేస్తూ ఆపరేషన్ ముస్కాన్ ద్వా రా 18ఏండ్ల లోపు పిల్లలు, వివిధ షాపులల్లో పని చేస్తే వారిని విముక్తి కల్పించి వారికి మంచి భవిష్యత్ అందించాలని కోరారు.

ఆర్థిక సాయం

బోయినపల్లి, జూలై 1: కొదురుపాకకు చెందిన అబ్దుల్ బాసిద్ కొన్నేండ్ల క్రితం నీలోజిపల్లిలోని ప్రభుత్వ పాఠశాలలో అటెండర్‌గా పని చేశాడు. ఇటీవల రెండు కిడ్నీలు చెడిపోగా, దవాఖానలో చూపించుకునే స్థోమత లేక ఇబ్బందిపడుతున్నాడు. బాసిద్‌కు సాయం చేయాలని కొందరు సోషల్‌మీడియాలో పోస్ట్ చేయగా, మిడ్ మానేరు పోరాట కమిటీ గ్రూప్ సభ్యులు ముందుకువచ్చారు. ఈ క్రమంలో సోమవారం వారు కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలం మల్కాపూర్‌లో బాసిద్ ఇంటికెళ్లి రూ.33వేలు అందించారు. మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దృష్టికి తీసుకెళ్లి బాసిద్‌కు అండగా ఉంటామని భరోసానిచ్చారు. దాతలు ముందుకువచ్చి బాధిత కుటుం బానికి సాయం చేయాలని వారు కోరారు. ఇక్కడ కూస రవీందర్, అనుముల హరికృష్ణ , చెంచు నాగరాజు ఎర్ర మల్లారెడ్డి, నాగిరెడ్డి, ముత్తయ్య, ఒరిడి మహేందర్, తదితరులు ఉన్నారు.

లయన్స్ క్లబ్ కార్యవర్గం ఎన్నిక

వేములవాడ, జూలై 1: వేములవాడ పట్టణ లయన్స్ క్లబ్ కార్యవర్గ సభ్యులు సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. అధ్యక్షుడిగా కట్కం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా బాశెట్టి శ్రీనివాస్, కోశాధికారిగా వారాల వెంకట కృష్ణతో 320జీపాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ అనంతుల శివప్రసాద్ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ, పేదవారికి అన్ని విధాలుగా సహకారం అందిస్తామన్నారు. ఇక్కడ రెండో వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ మోర భద్రేశం, రీజియన్ చైర్మన్ లయన్ పోతాని ప్రవీణ్‌కుమార్, జోన్ చైర్‌పర్సన్ లయన్ మారం కుమార్, లయన్స్ క్లబ్ జిల్లా కోర్ కమిటీ సభ్యులు వెంకటేశ్వర్‌రావు, చార్టర్ ప్రెసిడెంట్ లయన్ కిషన్, వేములవాడ, సిరిసిల్ల, రుద్రంగి క్లబ్ బాధ్యులు ఉన్నారు.

రుద్రంగి, జూలై 1: లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని 320జీ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ అనంతుల శివప్రసాద్ ఆధ్వర్యంలో సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. లయన్స్ క్లబ్ రుద్రంగి అధ్యక్షుడిగా గోడికార్ హీరోజి, సెక్రటరీగా బండి యాదగిరి, కోశాధికారిగా కొమురె శంకర్ ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో రీజియన్ చైర్మన్ పోతని ప్రవీణ్‌కుమార్, జోన్ చైర్‌పర్సన్ మారం కుమార్, జిల్లా క్యాబినెట్ సభ్యుడు తీపి రెడ్డి వెంకట్‌రెడ్డి, సభ్యులు ఎర్రం గంగనర్సయ్య, మరిపెల్లి అంతయ్య, గడప రఘుపతి రావు, మహేశ్, శశిధర్‌రావు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల నిరసన

గంభీరావుపేట, జూలై 1: దమ్మన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలలో ప్రభుత్వం అన్యాయం చేస్తున్నదని టీఆర్‌టీఎఫ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పాఠశాల ఎదుట ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. ఇక్కడ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయన్నగారి నారాయణ, టీచర్లు కొమురయ్య, నారాయణ, కవిత, విజయశ్రీ, ఉన్నారు.

డెంగీపై అవగాహన

కోనరావుపేట, జూలై 1: కనగర్తిలో ఒకరికి డెంగీ జ్వరం పాజిటివ్ రావడంతో జిల్లా పోగ్రాం అధికారి నయిమా గ్రామాన్ని సందర్శించారు. డెంగీ లక్షణాలు ఉన్న ఇంటితో పాటు గ్రామస్తులందరికీ అవగాహన కల్పించారు. సిబ్బందితో దోమల నివారణ మందును పిచికారీ చేయించారు. ఇక్కడ హెచ్ ఈవో లింగం, ఏఎన్ఎం సరోజన, జీపీ కార్యదర్శి కవితారెడ్డి ఉన్నారు.

బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో

సిరిసిల్ల రూరల్, జులై 1: తంగళ్లపల్లి ఎంపీడీవోగా కుందారపు లక్ష్మీనారాయ ణ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ పడిగెల మానసను ఆయన మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు. ఎంపీడీవోకు కార్యదర్శులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

ప్రింటర్, ఎలక్ట్రికల్ బెల్ వితరణ

ముస్తాబాద్, జూలై 1: ఆవునూర్ ఉన్నత పాఠశాలకు సిద్దిపేట జిల్లా కేంద్రానికి చెందిన వీఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీ వంగ మహేందర్‌రెడ్డి రూ.25 వేల విలువైన ప్రింటర్, ఎలక్ట్రికల్ బెల్‌ను సోమవారం అందించారు. ఈ సందర్భంగా మహేందర్‌రెడ్డికి హెచ్ఎం మద్దికుంట లక్ష్మణ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

సిరిసిల్ల టౌన్, జూలై 1: అనుమతులు, గుర్తింపు లేకుండా జిల్లాలో నిర్వహిస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకుడు కంచర్ల రవిగౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్ సందీప్‌కుమార్ ఝాను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు కలెక్టర్ సానుకూలంగా స్పందించారని, తక్షణమే విద్యాశాఖ అధికారులకు చర్యల నిమిత్తం ఆదేశాలిస్తామని హామీఇచ్చారని తెలిపారు. ఇక్కడ బీఆర్ఎస్‌వీ జిల్లా నాయకుడు మట్టె శ్రీనివాస్, అరవింద్, కోడం వెంకటేశ్ ఉన్నారు.

రైతుల అభ్యున్నతికి కృషి

ఎల్లారెడ్డిపేట, జూలై 1: సహకార సంఘాల ద్వారా రైతుల అభ్యున్నతికి కృషి చేస్తున్నామని పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి పేర్కొన్నారు. సహకారం సంఘం పరిధిలో నలుగురు రైతులకు రూ.20.80లక్షల దీర్ఘకాలిక రుణం మంజూరు కాగా, సోమవారం ఆయన లబ్ధిదారులకు సదరు చెక్కులు అందించారు. ఇక్కడ డైరెక్టర్లు నేవూరి వెంకటనర్సింహారెడ్డి, సీఎస్సీ చైర్మన్ చందనం బ్రహ్మచారి, కొడిమోజు దేవేందర్, చిట్టి శంకర్, ప్రదీప్‌గౌడ్, సీఈవో కిశోర్ ఉన్నారు.

ఇల్లంతకుంట ఎస్ఐగా శ్రీకాంత్

ఇల్లంతకుంట, జూలై 1: మండల ఎస్ఐగా కదిరె శ్రీకాంత్ గౌడ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు ఇక్కడ విధులు నిర్వర్తించిన రాజుగౌడ్ సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలానికి బదిలీ కాగా, ఆయన స్థానంలో శ్రీకాంత్‌గౌడ్ ఇక్కడికి వచ్చారు. ఈ క్రమంలో పోలీస్‌స్టేషన్‌లో బాధ్యతలు చేపట్టారు.

విప్ ఆది శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న టెక్స్‌టైల్ పార్క్ అసోసియేషన్ అధ్యక్షుడు అన్నల్‌దాస్ అనిల్,కార్యవర్గ సభ్యులు

విప్‌ను కలిసిన టెక్స్‌టైల్ పార్క్ అసోసియేషన్ సభ్యులు

సిరిసిల్ల రూరల్, జులై 1: తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లి శివారులోని టెక్స్‌టైల్‌పార్క్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు సోమవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు అన్నల్ దాస్ అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో కార్యవర్గ సభ్యులు విప్‌ను సన్మానించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని విప్ అభినందించారు. ఇక్కడ టెక్స్‌టైల్ పార్క్ ఉపాధ్యక్షుడు వేముల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి అంకారపు కిరణ్, కోశాధికారి యెల్లె లక్ష్మీనారాయణ, సహాయ కార్యదర్శి కట్టెకోల శివశంకర్, కార్యవర్గ సభ్యులు ఉన్నారు

తెరపై తానే.. గురువు అతనే..

- సంబ్రమాశ్చర్యంలో విద్యార్థులు

డిజిటల్ తరగతులు బోధిస్తున్న టీచర్

చందుర్తి, జూలై 1: జోగాపూర్‌లోని జిల్లా పరిషత్ పాఠశాలలో మెడికల అంజయ్య తెలుగు ఉపాధ్యాయుడిగా విధులు నిర్వర్తిస్తున్నారు. అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన అం జయ్యకు గతంలో డిజిటల్ పాఠ్యాంశాల రూపకల్పన చేశారు. ఈ నేపథ్యంలో పదో తరగతి తెలుగు వాచకం గురించి వివరించారు. ఈ క్రమంలో సోమవారం పాఠశాలలో తెలుగు పాఠం డిజిటల్ తరగతులు బోధిస్తుండగా, డిజిటల్ తెరపై తాను రూపొందించినవే చెప్పాల్సి రావడంతో ఒకింత ఉద్వేగానికి లోనయ్యాడు. తెరపై తమ మాస్టారు కనిపించడంతో విద్యార్థులు సంబ్రమాశ్చర్యానికి గురయ్యారు.

వేములవాడ ఏఎస్పీగా శేషాద్రినీరెడ్డి

శేషాద్రినీరెడ్డి

వేములవాడ, జూలై 1: వేములవాడ పోలీస్ సబ్‌డివిజన్ ఏఎస్పీగా 2021 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన శేషాద్రినీరెడ్డిని బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎనిమిది మంది ఐపీఎస్‌ల బదిలీలో భాగంగా మొదటిసారిగా వేములవాడ సబ్‌డివిజన్‌కు ఏఎస్పీ స్థాయి అధికారిని కేటాయించారు. కాగా, గురువారం ఆమె బాధ్యతలు స్వీకరించనున్నారు. ఇదివరకు ఇక్కడ విధులు నిర్వర్తించిన డీఎస్పీ నాగేంద్రారిని బదిలీ చేశారు.

డీలక్స్ బస్సులో ప్రయాణిస్తే బహుమతులు

కలెక్టరేట్, జూలై 1: ఆర్టీసీ డీలక్స్ బస్సుల్లో ప్రయాణించే మహిళలకు బహుమతులు ఇవ్వనున్నట్లు సిరిసిల్ల డిపో మేనేజర్ మనోహర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని మహిళా ప్రయాణికులు సిరిసిల్ల డిపో నుంచి సిరిసిల్ల–వరంగల్, సిరిసిల్ల–కరీంనగర్ నాన్‌స్టాప్ రూట్‌లలో ప్రయాణించే వారికి బహుమతులు ప్రదానం చేస్తామనిరు. ఈ రూట్లలో 12డీలక్స్ బస్సులు నడుస్తున్నాయని, ఈ బస్సుల్లో ప్రయాణించే మహిళలకు గిఫ్ట్ స్కీం ప్రవేశ పెట్టామని తెలిపారు. ప్రతి నెలా 1, 17 తేదీల్లో డ్రా తీయనున్నట్లు చెప్పారు. ప్రతి 15రోజులకు ముగ్గురు మహిళా ప్రయాణికులకు వెయ్యి రూపాయల విలువైన గిఫ్టులు అందిస్తామన్నారు. మహిళలు తమ టికెట్ వెనుక పేరు, ఊరు, ఫోన్ నంబర్ రాసి బస్సులో డ్రైవర్ సీటు వెనుక అమర్చిన గిఫ్ట్ స్కీమ్ బాక్స్‌లో టికెట్ వేయాలని సూచించారు.

హెడ్ కానిస్టేబుల్ సస్పెన్షన్

తెలంగాణ చౌక్, జూలై 1: తంగళ్లపల్లి పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న హెడ్ కాన్స్టేబుల్ సాంబశివరావును సస్పెండ్ చేసినట్లు ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్